epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం - ఆగస్టు 27- 2023 - పేజీలు : 3

## తెలుగు సినీ పరిశ్రమకు జాతీయ అవార్డులు

### - హర్షం వ్యక్తంచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్



**టీమీడియా,ఆగస్టు25,హైదరాబాద్:** తెలుగు సినీ పరిశ్రమకు జాతీయ అవార్డులు దక్కడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తంచేశారు. జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలకు అభినందనలు తెలిపారు. జాతీయ ఉత్తమ నటుడి అవార్డు సాధించిన అల్లు అర్జున్‌ను సీఎం కేసీఆర్ అభినందించారు. తొలిసారిగా తెలుగు నటుడికి బెస్ట్ యాక్టర్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డులు సాధించిన ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప చిత్రబృందానికి అభినందనలు తెలిపారు.రెండు రోజులక్రితం 69వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు దక్కింది. దీంతో తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డ్ దక్కించుకున్న తొలి యాక్టర్‌గా బన్నీ చరిత్ర సృష్టించాడు. ఇక ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు ఆరు అవార్డులు వచ్చాయి. మొత్తంగా తెలుగు సినిమాకు పదకొండు అవార్డులు దక్కాయి.

# చంద్రయాన్-3 దిగిన స్థలం

# శివశక్తి పాయింట్‌గా నామకరణం

### - ఆగస్టు 23 నేషనల్ స్పేస్ డే

### - ప్రధానమంత్రి నరేంద్ర మోడి



**టీమీడియా,ఆగస్టు25,బెంగుళూరు :** దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటనలను ముగించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి నేరుగా శనివారం ఉదయం బెంగుళూరుకు చేరుకున్నారు. చంద్రయాన్-3 ప్రయోగాన్ని విజయవంతం చేసి భారత ఖ్యాతిని దశదిశలు వ్యాపింప చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను కలుసుకుని వారిని అభినందించారు. బెంగుళూరులోని హాల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ... ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడానికి తననుతాను ఆపుకోలేక నేరుగా బెంగుళూరుకు వచ్చానని హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇస్రో చేరుకున్న మోడి శాస్త్రవేత్తలను అభినందించారు. ఇది సరికొత్త భారతదేశానికి వేకువని కొనియాడారు. ' జై విజ్ఞాన్, జై అనుసంధాన్ ' అని నినదించి ప్రజలను ఉత్సాహపరిచారు

**చంద్రయాన్-3 బృందంతో ఫోటోలు:**

ఆ తరువాత రోడ్ షో నిర్వహించి ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్‌కు ప్రధాని చేరుకున్నారు. అక్కడ శాస్త్రవేత్తలను అభినందించారు. ముందుగా చంద్రయాన్-3 బృందంతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. అనంతరం ఇస్రో చైర్మన్ ఎస్.సోమ్‌నాథ్ ప్రధానికి చంద్రయాన్-3 ప్రయోగంలో వివిధ దశల గురించి వివరించారు.

**భారత్ సత్తా ఏంటో ఇస్రో ప్రపంచానికి చూపించింది :**

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడి మాట్లాడుతూ ... ఈరోజు భారత్ చంద్రుడిపై అడుగు పెట్టిందని, భారతదేశం ప్రపంచానికి వెలుగులు విరజిమ్ముతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాను దక్షిణాఫ్రికాలో ఉన్నా తన మనసంతా ఇక్కడే ఉందని అన్నారు. " మిమ్మల్ని కలవడానికి ఎంతో ఉత్కంఠతో ఎదురు చూశాను " అని అన్నారు. భారత్ సత్తా ఏంటో ఇస్రో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఇస్రో శాస్త్రవేత్తల కఅషికి, నిబద్ధతకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. చంద్రయాన్-3 విజయం దేశ ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని, ఇది మామూలు విజయం కాదు... శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకెళ్తోందని చెప్పారు. ప్రతీ ఇంటిపైనే కాదు.. చంద్రుడిపై కూడా భారత జెండా ఎగురుతోందని ప్రధాని హర్షాన్ని వ్యక్తం చేశారు.

**శివశక్తి పాయింట్‌గా నామకరణం :**

ఇస్రో సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. భారతదేశం శక్తి సామర్థ్యాలను ప్రపంచమంతా కీర్తిస్తోందని చెప్పారు. ఎవ్వరూ సాధించలేని విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు సాధించారని ప్రశంసించారు. దేశాభివఅద్ధిలో స్పేస్ టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. చంద్రయాన్-3 అడుగుపెట్టిన స్థలాన్ని శివశక్తి పాయింట్‌గా నామకరణం చేస్తున్నామని ప్రధాని ప్రకటించారు. చంద్రయాన్-2 దిగిన ప్రాంతాన్ని తిరంగా పాయింట్‌గా పేరు పెడుతున్నామని తెలిపారు.

**ఆగస్టు 23నేషనల్ స్పేస్ డే:** ఈ ప్రయోగంలో మహిళా సైంటిస్టుల పాత్ర ఎంతో ఉందని ప్రధాని ప్రశంసించారు. భారత సాంకేతిక శక్తిని ప్రపంచమంతా చూస్తోందన్నారు. అంతరిక్ష రంగంలో భారతదేశం చరిత్ర సఅష్టించిందని చెప్పారు. ఇస్రో శాస్త్రవేత్తలు దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చారని సంతోషం వ్యక్తం చేశారు. " చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగుపెట్టిన ఆగస్టు 23ను మనం నేషనల్ స్పేస్ డేగా జరుపుకుందాం " అని ప్రధాని మోడి ప్రకటించారు.

# సెప్టెంబర్ 1 నుంచి చంద్రబాబు

### - రాష్ట్రవ్యాప్త పర్యటన

### - ప్రతి ఇంటిని సందర్శించేలా ప్రణాళిక



**టీమీడియా,ఆగస్టు25,అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పుడే ఎన్నికల కోలాహలం కనిపిస్తోంది. ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధమైపోయాయి. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. ఈసారి ఎలాగైనా పవర్ లో రావాలని కంకణం కట్టుకున్న చంద్రబాబు అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ప్రజల్లోకి వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు.అమరావతిలో చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరుగుతోంది. ప్రజల్లోకి నేతలు పెద్ద ఎత్తున వెళ్లేలా కార్యాచరణ ప్రారంభించబోతున్నారు చంద్రబాబు. సెప్టెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు రాష్ట్రంలో ప్రతి ఇంటినీ సందర్శించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు చంద్రబాబు. వచ్చే రెండు నెలల్లో 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేలా అక్కడ రోడ్ షోలు, బహిరంగ సభలు ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ సీనియర్ నేతలు, స్టేట్ కమిటీలో ఉన్న నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఈ సమావేశం జరుగుతోంది అని టీడీపీ నేతలు అంటున్నారు. టీడీపీ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. దీనికి సంబంధించిన వెబ్ సైట్ కూడా లాంచ్ చేయబోతున్నారు. దాదాపు 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే బాదుడే-బాదుడు, ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలను సక్సెస్ ఫుల్ కంప్లీట్ చేశారు చంద్రబాబు. ఇప్పుడు సెప్టెంబర్ 1 నుంచి కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టారు. అలాగే నేతల పనితీరుపైనా బేరీజు వేయనున్నారు. ఇంచార్జ్ ల పనితీరును సునిశితంగా పరిశీలిస్తున్నారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు చంద్రబాబు. ఎన్నికల వేళ మరింత ఉత్సాహంగా పని చేసేలా నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# దేశంలోనే అత్యధిక మొక్కలు నాటిన ఘనత తెలంగాణాదే

### - మంత్రి హరీష్ రావు



**టీ మీడియా, ఆగస్ట్ 26, సిద్ధిపేట :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ఒకేరోజు కోటి మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంతో పాటు సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి హరిత హారం కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారన్నారు..సిద్ధిపేట శివారు రంగనాయక సాగర్ తెలంగాణ తేజోవనంలో శనివారం ఉదయం జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 30వేల మొక్కలు నాటారు. అనంతరం ఆర్ట్ గ్యాలరీ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హరితహారం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 273.33 కోట్ల మొక్కలు నాటి, దేశంలోనే అత్యధిక మొక్కలు నాటిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డులో నిలిచిందని కేంద్రం పార్లమెంటులో చెప్పిందని వెల్లడించారు. ఆ తర్వాత మహారాష్ట్రలో 30 కోట్లు నాటి రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో రాష్ట్రంలోనే సిద్ధిపేట జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు. ప్రపంచంలో పర్యావరణ హితమై బ్రెజిల్, చైనా తర్వాత తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అతిపెద్ద మానవ ప్రయత్నం తెలంగాణకు హరితహారం కార్యక్రమంగా చరిత్రకెక్కిందని మంత్రి వెల్లడించారు. అడవులు పెరగాలి. కోతలు పోవాలనే సీఎం కేసీఆర్ నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలతో గ్రీన్ కవర్ పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనంతో ఇప్పటికే 28 శాతానికి చేరిందని, మరో 5 శాతం సాధిస్తే 33 శాతం అడవులు ఉన్న రాష్ట్రంగా దేశానికే తెలంగాణ రోల్ మోడల్ అవుతుందని అన్నారు. అన్నింటా ఆదర్శంగా నిలిచినట్లే ఇప్పటికే ఆకుపచ్చ సిద్ధిపేటగా మార్చుకున్నామని, దాన్ని అలాగే కొనసాగిద్దామని, ఎక్కడ పెరిగే మొక్క పడిపోయినా గమనించి దానికి కట్టె కట్టి సరి చేయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సిద్ధిపేట స్వచ్ఛబడి సందర్శించి చెత్త నుంచి సంపద ఏలా సృష్టించొచ్చునో స్వచ్ఛత పాఠాలు నేర్చుకోవాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ కు మంత్రి సూచించారు.

# అనుభవం లేకపోతేనేం అదానీ కదా..?

### - సూర్యాపేట- ఖమ్మం హైవే కాంట్రాక్టు

### - అర్హత లేకున్నా ఉన్నట్లు ధ్రువీకరించారు

### - కాగ్ నివేదికలో వెల్లడి

### - నేషనల్ హైవే కాంట్రాక్టుల భాగోతం




**టీమీడియా,ఆగస్టు25,న్యూఢిల్లి బ్యూరో :** సూర్యాపేట-ఖమ్మం మధ్య నిర్మించిన నాలుగు లేన్ల జాతీయ రహదారి కాంట్రాక్టును.. రోడ్డు నిర్మా ణంలో ఎటువంటి అనుభవం లేని అదానీ కంపెనీకి కట్టబెట్టా రని కాగ్ తాజా నివేదిక వెల్లడించింది. అదానీ ట్రాన్స్పోర్ట్ అనే కంపెనీ సారథ్యంలోని 'సూర్యాపేట-ఖమ్మం రోడ్ ప్రైవేట్ లిమిటెడ్' కన్సార్టియంకు ఈ కాంట్రాక్టును 2019లో మంజూరు చేశారు. 'కన్సార్టియంలో 74శాతం వాటా ఉన్న అదానీ ట్రాన్స్ పోర్ట్ జాతీయ రహదారుల నిర్మాణంలో ఐదేళ్ల అనుభవం ఉండాలన్న నిబంధనను పూర్తి చేయలేదు. ఆ కంపెనీ సమ ర్పించిన పనుల జాబితా ప్రకారం.. గతంలో ఎన్నడూ ప్రత్య క్షంగాగానీ, పరోక్షంగాగానీ రోడ్డు నిర్మాణ పనుల్లో పాల్గొన్న అనుభవం లేదు. అయినప్పటికీ, జాతీయ రహదారుల ఆధా రిటీ సంస్థ ఎటువంటి కారణాలు చూపకుండానే, ఆ కంపెనీని సాంకేతికంగా అర్హత ఉన్నట్లు ప్రకటించింది. రూ.1566.30 కోట్ల విలువైన ప్రాజెక్టును 2019 మార్చిలో మంజూరు చేసింది' అని కాగ్ వివరించింది. కాంట్రాక్టు ప్రక్రియ సంద ర్భంగా కన్సార్టియంలోని ప్రధాన భాగస్వామి (అదానీ ట్రాన్స్ పోర్ట్) మరో కంపెనీ నిర్మాణ అనుభవాన్ని ఎక్స్పీరియన్స్ సర్టి ఫికేట్గా ప్రభుత్వానికి సమర్పించిందని తెలిపింది. ఆ 'మరో కంపెనీ'కి అసలు రహదారుల నిర్మాణంలో పని చేసిన అనుభ వమే లేదని, అది విద్యుత్ రంగంలో పనిచేసే కంపెనీ అని పేర్కొంది. దీంతోపాటు ప్రధాన భాగస్వామి రూ.304.33 కోట్ల కనీస నికర ఆస్తులను కలిగి ఉన్నట్లు ధ్రువీకరించే చార్టెడ్ ఎకౌంటెంట్ సర్టిఫికేట్ ఓ థర్డ్ పార్టీ పేరు మీద ఉందని కాగ్ వెల్లడించింది. ఈ వివరాలను న్యూస్ లాండ్రీ వెబ్సైట్ తెలియ జేసింది. కాగ్ వెల్లడించిన అంశాలపై అదానీ గ్రూపు సంస్థల అధికార ప్రతినిధిని న్యూస్లాండ్రీ సంప్రదించగా, అదానీ గ్రూపు సంస్థలు నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలు ఎటువంటివైనా వాటిని తాము ఖండిస్తామని చెప్పారు. సూర్యాపేట-ఖమ్మం నాలుగు లేన్ల జాతీయ రహదారిని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించారు. మొత్తం వ్యయంలో ఎన్హెచ్ఎఐ వాటా 40 శాతం కాగా, కన్సార్టియం వాటా 60 శాతం. అయితే, సదరు 60 శాతంలో 20-25 శాతమే కన్సార్టియం చెల్లించగా, మిగిలిన మొత్తాన్ని రుణాల ద్వారా సమీకరించింది. ఈ రహదారి నిర్మాణం పూర్తయి పోయి ప్రస్తుతం వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తు న్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై కాగ్ నివేదిక వెలువడటం సంచలనంగా మారింది.

**తీవ్రంగా అవకతవకలు :** కేంద్రప్రభుత్వం భారత మాల పరియోజన' పేరుతో తొలిద ఫాలో మంజూరు చేసిన జాతీయ రహదారుల ప్రాజెక్టులను కాగ్ తన నివేదికలో సమీక్షించింది. ఈ భారీ కాంట్రాక్టుల మంజూరులో తీవ్రమైన అవకతవకలు చోటు చేసుకున్నట్లు గుర్తించింది. నిబంధనలను ఉల్లంఘించి అదానికి సూర్యాపే ట-ఖమ్మం హైవే కాంట్రాక్టును ఇచ్చినట్లుగానే, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పనులు మంజూరు చేశారని తెలిపింది. ఓ బీజేపీ నాయకుడికి చెందిన కంపెనీకి, బీజేపీకి విరాళాలు ఇచ్చిన నాలుగు కంపెనీలకు కూడా కాంట్రాక్టులు కట్టబెట్టా రని కాగ్ బట్టబయలు చేసింది.

## 24 మందితో టీటీడీ

# కొత్త పాలక మండలి..

### - తెలంగాణ నుంచి ఇద్దరికి అవకాశం



**టీ మీడియా,ఆగస్టు25,తిరుమల :** తిరుపతి దేవస్థానం(టీటీడీ) కొత్త పాలక మండలి ఏర్పాటు అయింది. టీటీడీ కొత్త పాలక మండలి సభ్యుల జాబితా విడుదల అయింది. 24 మందితో టీటీడీ పాలక మండలి ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి ఇద్దరికి టీటీడీ పాలక మండలిలో అవకాశం లభించింది. టీటీడీ పాలకమండలి సభ్యుల నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీశ్ కుమార్, ఎమ్మెల్యే ఉదయభాను సామినేని, ఎమ్మెల్యే తిప్పేస్వామి, సిద్ధవటం యానాదయ్య, చందే అశ్వర్థ నాయక్, మేక శేషుబాబు, ఆర్ వెంకట సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి గారి సీతారామా రెడ్డి, గాదిరాజు వెంకట సుబ్బరాజు, పినాక శరత్ చంద్రారెడ్డి, రామ్ రెడ్డి సాముల, బాలసుబ్రమణియన్ పళనిసామి, ఎస్ఆర్ విశ్వనాథ్ రెడ్డి, గడ్డం సీతా రెడ్డి, కృష్ణమూర్తి వైద్యనాథన్, సిద్ధా వీర వెంకట సుధీర్ కుమార్, సుదర్శన్ వేణు, నెరుసు నాగసత్యం, ఆర్ వీ దేశ్ పాండే, అమోల్ కాలే, డాక్టర్ ఎస్ శంకర్, మిలింద్ కేశవ్ నర్వేకర్, డాక్టర్ కేతన్ దేశాయి, బోరా సౌరభ్ కు స్థానం లభించిందిఎమ్మెల్యే కోటాలో పోన్నాడ వెంకట సతీశ్ కుమార్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామికి అవకాశం ఇచ్చారు. తెలంగాణ నుంచి పినాక శరత్ చంద్రారెడ్డి, గడ్డం సీతా రెడ్డి(ఎంపీ రంజిత్ కుమార్ రెడ్డి సతీమణి)కి చోటు దక్కింది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుంచి మేక శేషుబాబు, గడిరాజు వెంకట సుబ్బారాజు (ఉంగుటూరు), నెరుసు నాగసత్యం (ఏలూరు), సిద్ధవటం యానాదయ్య(కడప), కర్నూలు నుంచి సీతారామారెడ్డి, సిద్ధా రాఘరావు కుమారుడు సిద్ధా వీర వెంకట సుధీర్ కుమార్ (ప్రకాశం జిల్లా), అనంతపురం నుంచి అశ్వథామ నాయక్ కుస్థానం దక్కింది. మహారాష్ట్ర నుంచి అమోల్ కాలే, సౌరభ్ బోరా, మిలింద్ నర్వేకర్ కు అవకాశం కల్పించారు. తమిళనాడు నుంచి డాక్టర్ శంకర్, కృష్ణమూర్తి, కర్నాటక నుంచి దేశ్ పాండేకు పాలక మండలిలో చోటు లభించింది.

# అనుమతులు లేకుండా మరమ్మత్తులే ప్రమాదానికి కారణం

### - సిగ్నల్ ఇన్‌ఛార్జ్ కు బెయిల్ ఇవ్వద్దు

### - ఒడిషా రైలు ప్రమాదంపై సిబిఐ

వివరాలు.. 3



## జగన్ పాలనలో అలంకారప్రాయంగా సర్పంచులు

**- నారా లోకేశ్**



**టీ మీడియా, ఆగస్ట్ 26, నూజివీడు :** జగన్ పాలనలో నిధులు, విధులు లేకుండా సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాల్లా మార్చారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. కరెంట్ లేని బటన్ ఎన్నిసార్లు నొక్కినా డబ్బులు పడవంటూ ఎద్దేవా చేశారు. నూజివీడు నియోజకవర్గం ముసునూరు గ్రామస్థులతో ఆయన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల జేబులకు చిల్లు ఎలా పొడవాలని చూసే పెత్తందారు సైకో జగన్ అంటూ లోకేశ్ ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో అప్రకటిత కరెంటు కోతలతో రాష్ట్రమంతా చీకట్లు అలముకున్నాయన్నారు. వ్యవసాయం, పరిశ్రమలకు కరెంటు కోతలు శాపంగా మారాయన్నారు. సైకో సీఎం చర్యలతో ఏపీ పరువు పోయిందని విమర్శించారు.నూజివీడు ఎమ్మెల్యే కొడుకు మహా కేటు అని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, మట్టి దోపిడీనేనని లోకేశ్ ఆరోపించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో అసలు లబ్ధిదారులను అధికార పార్టీ మోసం చేసిందని ఆవేదన చెందారు. రైతులకు 9గంటలు ఉచిత కరెంటు సరఫరా చేయట్లేదని రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

## మానవజాతి మనుగడకై వృక్షాలు ఎంతో అవసరం

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**టి మీడియా, ఆగష్టు 26, హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఎమ్మెల్యే సైది రెడ్డి గారు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేనివిధంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో ఏకధాటిగా 8 సంవత్సరాలు నడిపించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఎన్నో కోట్ల మొక్కల్ని నాటడం నాటిన ప్రతి మొక్క కూడా నేడు పచ్చదనంతో గ్రామాలకు స్వాగతం పలుకుతుందని,హరిత విప్లవానికి నాందిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఎంతో గర్వకారణమని, నియోజకవర్గ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంలో కూడా అధికారుల పాత్ర అభినందనీయమని అన్నారు..ఇకపై కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా పెట్టుకోవాలని అధికారులు వాటిని పర్యవేక్షించాలని లేనట్లయితే అధికారులపై కూడా అదే స్థాయిలో చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన గల్ఫ్ కార్మికుల కుమార్తె

**- సన్మానించిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి**



**టీ మీడియా, ఆగస్ట్ 26, జన్నారం :** మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పూజారి రాజన్న కుమార్తె మధులత మెడికల్ సీట్ సాధించడంతో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుడి కుమార్తె మెడికల్ సీట్ సాధించడం మండలానికే గర్వకారణమని,భవిష్యత్తు లో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుగు మల్లికార్జున్ జాడి లచ్చన్న మానుక శంకర్ శివాజీ గంగయ్య గంగ నాయక్ రవి నాయక్ ఆనంద్ కిరణ్ సోమలింగు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**టీ మీడియా, ఆగస్ట్ 26, జన్నారం:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం రోజు ఉట్నూర్ ఆర్డీవో జీవకర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త దరఖాస్తులను బీఎల్‌వోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆమోదించాలన్నారు. బీఎల్‌వోలు రిజిస్టర్ తప్పని సరిగా నిర్వహించాలని, ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్.ఐ భానుచందర్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి చూసే బిఆర్ఎస్ లోకి వలసలు

**- ఎమ్మెల్యే సైదిరెడ్డి**



**టి మీడియా, ఆగష్టు 26, హుజూర్ నగర్ :** బీఆర్ఎస్ తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సంధ్యారాణి శేషు, హుజూర్ నగర్ మున్సిపాలిటీ 12వ వార్డు కి చెందిన మాజీ కౌన్సిలర్ కాల్వపల్లి బ్రహ్మారెడ్డి ఒక 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు , రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, జడ్పిటిసి చంద్రకళా సైదిరెడ్డి, , సింగిల్ విండో చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి, అందే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలి

**- ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**



**టీ మీడియా, ఆగస్ట్ 26, నడిగూడెం :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలని మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించించిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం ,గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని అన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలిపారు. హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనదని అన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని అన్నారు. ఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, ఎంపీఓ వై లింగారెడ్డి ,ఏపీవో నగేష్, ఈసి ఉమ్లు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త థీమ్‌తో అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



**టీ మీడియా, ఆగస్ట్ 26, హైదరాబాద్ :** అర్బన్ ఫారెస్ట్ పార్కులను సరికొత్త థీమ్‌తో అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు, కోటి వృక్షార్చనలో భాగంగా మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్కును మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, ఎంపీలు సంతోష్ కుమార్, రంజిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు అర్బన్ లంగ్ స్పేస్ లో భాగంగా పట్టణ, నగరవాసులకు మానసిక ఉల్లాసం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో ఇప్పటి వరకు 283 కోట్ల మొక్కలు నాటామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులకు గాను 74 పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. గతంలో డంపింగ్ యార్డుగా మారిన ఈ ప్రాంతాన్ని అటవీ అభివృద్ధి సంస్థ అర్బన్ ఫారెస్ట్ పార్కుగా తీర్చిదిద్దడంతో ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదాన్ని పంచే పార్కుగా మారిందన్నారు. ఫారెస్ట్ ట్రెక్ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగిందని ప్రతీ రోజు 3 వేల మంది, వీకెండ్ లో 5 వేల మంది పార్కులో సేదతీరుతున్నారని అన్నారు.

# కాంగ్రెస్ లో భారీ చేరికలు



**టీ మీడియా, ఆగస్ట్ 26, పెద్దపల్లి బ్యూరో :** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో రాగినేడు, పెద్దకల్వల గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలుమరియు యువకులు కాంగ్రెస్ లో చేరారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని విజ్జన్న నివాసంలో పెద్దకల్వల గ్రామానికి చెందిన కోట సునీల్ (వార్డు సభ్యులు), బుషనవెని రవి(వార్డు సభ్యులు), కోట కొమురయ్య (గౌడ సంఘం అధ్యక్షుడు),కోట మదునయ్య, భుషనవెన పోచాలు, బుషనవేని రామయ్య, కోట కొమురయ్య,బుషణవెని శ్రీనివాస్, కోట మొగిలి, కోట సందీప్, బుషణవెని నంబయ్య, ఎరవెని కొమురయ్య, కోట సమ్మయ్య, ఎండీ. రఫీక్, రాగినేడు గ్రామానికి చెందిన చింతపండు శ్రీనివాస్ (కాపు సంఘం అధ్యక్షులు), పేసరు మదునయ్య, పడాల సత్యనారాయణ, నాగపురి మల్లయ్య, గుంటు రమేష్, పొలవెని సురేష్, మంద మల్లేష్, ఇట్టవేని పరుశురాం, నాగపురి సంతు, మల్లేత్తుల అనిల్, నేరెళ్ళ వెంకటేష్, భూస రాజు, వేల్పుల శివ, ఇట్టవెని లక్ష్మన్, దండు మనోహర్, గున్నాల రమేష్, గుండ అశోక్, దొమ్మటి తిరుపతి, చిన్నాల హరీష్, యాదగిరి సంతోష్, చింతపండు హరీష్, ఆకుల అజయ్, చింతపండు మహేందర్, యాదగిరి శ్రీనివాస్, కాదసు రాజు, భుస అనిల్, వేల్పుల అజయ్, పొన్నం మహేష్, కొలిపాక సందీప్, పొన్నం విజయ్, పొన్నం సాయి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది. విజయరమణ రావు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి మండల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీని తలపించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీ

**- ఎమ్మెల్యే బాల్క సుమన్**



**టీ మీడియా, ఆగస్టు 26, రామకృష్ణాపూర్ :** చెన్నూరు నియోజకవర్గం నుండి రెండవసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బాల్క సుమన్ ఎంపిక చేయబడిన సందర్భంగా శనివారం విజయోత్సవ ర్యాలీని ఇందారం నుండి జైపూర్, భీమారం, చెన్నూర్ మీదిగా మంగళ హారతులు, డప్పు చప్పుళ్ళతో, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణుల ప్రజలు, వేలాది మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ తో వెళ్లి చెన్నూరు అంబేద్కర్ చౌక్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సభలో ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూరు బీఆర్ఎస్, కేసీఆర్ కంచుకోట,82% ప్రజలు చెన్నూరులో బీఆర్ఎస్ కే ఓటేస్తామని సర్వేలు చెబుతున్నాయి.రాష్ట్రంలో హ్యాట్రిక్ సర్కారు ఏర్పాటు చేస్తున్నాం.చెన్నూరులో బీఆర్ఎస్ తుఫాన్ నడుస్తుంది.భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఎవరెన్ని కుట్రలు చేసినా ఈ అభివృద్ధి మహా యజ్ఞం ఆగదు. గతంలో మారుమూల ప్రాంతంగా ఉన్న చెన్నూరు ఇప్పుడు రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా ఎదుగుతుంది.దయచేసి ప్రజలు ఆగం కావద్దు,దొంగ సర్వేలు, లీకులతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో దాదాపుగా రోడ్లు, బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేసాం. చెన్నూరు పట్టణం నడిబొడ్డున నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ దవాఖాన ను త్వరలో ప్రారంభిస్తాం. చెన్నూరులో నాలుగు ఎకరాల్లో బస్సు డిపోను నిర్మిస్తున్నాం, త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తాం,80 కోట్లతో మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తున్నాం, రానున్న రోజుల్లో ఈ రెండు బ్రిడ్జిలను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నాం.భారీ వర్షాలతో నీట మునిగిన పంట నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం,చేసిన అభివృద్ధి ప్రజల ముందు ఉంది. ప్రజలపై నాకు పూర్తి విశ్వాసం ఉంది.భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తే ఉద్యమ స్ఫూర్తితో చెన్నూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన సర్పంచులు



**టీ మీడియా, ఆగస్ట్ 26, జన్నారం:** తెలంగాణకు హరితహారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా కోటి వృక్షార్జన కార్యక్రమంలో భాగంగా పొనకల్, తిమ్మాపూర్ గ్రామాలలో సర్పంచులు జక్కు భూమేష్, జాడి గంగాధర్, ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్ రావు లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు కోటి మొక్కలు నాటి హరిత తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అరునా రాణి,ఎంపీవో రమేష్, ఏపీవో రవీందర్ ,కో ఆప్షన్ సభ్యులు లెక్కల మల్లయ్య , రాగుల శంకర్ జాజల శ్రీకాంత్ ,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ ప్లేట్ల కంపెనీలో చెలరేగిన మంటలు



**టీ మీడియా, ఆగస్ట్ 26, హైదరాబాద్:** రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో భారీ ప్రమాదం జరిగింది. మైలార్‌దేవ్‌పల్లిలోని టాటానగర్‌లో ఉన్న ఇస్తరాకుల కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా కంపెనీ మొత్తానికి విస్తరించడంతో అగ్నికీలలు భారీగా ఎగసిపడ్డాయి. దీనికితోడు దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. అయితే కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు మంటలను గమనించి బయటకు పరుగులు తీయడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, పేపర్ ప్లేట్ల పరిశ్రమ ఇండ్ల మధ్య ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

## అంతరిక్షంలోకి మహిళా రోబో

**- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్**




**టీ మీడియా, ఆగస్ట్ 26, న్యూఢిల్లీ :** గగన్ యాన్ మిషన్‌లో భాగంగా భారత్ మహిళా రోబో 'వ్యోమమిత్రా'ను పంపుతుందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రకటించారు. శనివారం నిర్వహించిన జి20 సదస్సులో ఆయన ప్రసంగించారు. అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో గగన్‌యాన్ మొదటి ట్రయల్ రన్‌ను ఇస్రో చేపట్టనుందని అన్నారు. రెండో ప్రయోగంలో మహిళా రోబో వ్యోమమిత్రను అంతరిక్షంలోకి పంపనున్నట్లు వెల్లడించారు. కరోనా మహమ్మారి కారణంగా గగన్‌యాన్ ప్రాజెక్ట్ ఆలస్యమైందని అన్నారు. ఇప్పుడు అక్టోబర్ మొదటి లేదా రెండవ వారంలో మొదటి ట్రయల్ రన్‌ను ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకువెళ్లడం ఎంత ముఖ్యమో .. వారిని వెనక్కి తీసుకురావడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. మనిషిలాగే అన్ని యాక్టివిటీస్‌ను నిర్వహించగలిగే ఈ రోబోను పంపిన తర్వాత అంతా సవ్యంగా ఉంటే ఇక వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపవచ్చని అన్నారు. భూమిపై నుండి 400 మీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి గగన్ యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను తీసుకువెళ్లనున్నారని అన్నారు.

## ఘోర రైలు ప్రమాదం -10 మంది మృతి



**టీ మీడియా, ఆగస్ట్ 26, తమిళనాడు :** తమిళనాడులోని మధురైలో శనివారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రామేశ్వరం నుంచి కన్యాకుమారికి వెళుతున్న రైలులోని ఓ ప్రైవేటు పార్టీ కోచ్‌లో టీ చేసుకునే ప్రయత్నంలో సిలిండర్ పేలి అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగి బోగీ మొత్తం దగ్ధమయ్యింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులు ఉత్తరప్రదేశ్ వాసులుగా అధికారులు గుర్తించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో రైలులో 63 మంది యాత్రికులు ఉన్నట్లు సమాచారం. రైలు కోచ్‌లోకి ఓ ప్రమాణికుడు రహస్యంగా సిలిండర్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. మంటలు చెలరేగిన వెంటనే కొంతమంది ప్రయాణికులు అప్రమత్తమై కిందకు దిగారు. ఈ ప్రైవేటు పార్టీ కోచ్‌ను ఐఆర్‌సీటీసీ పోర్టల్ నుంచి ఎవరైనా బుక్ చేసుకోవచ్చు.ఈ ఘటనపై రైల్వే శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఆఫీస్ బేరర్ల సమావేశం



**టి మీడియా, ఆగష్టు 26, హుజూర్ నగర్ :** హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ బేరర్ల సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కెప్టెన్ ఉత్తమ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులందరూ తప్పనిసరిగా చురుకుగా పాల్గొనాలని, రేపటిలోగా వారి పట్టణాలు/గ్రామాల్లో దానిని పూర్తి చేయాలన్నారు.. వెంటనే ప్రతి 100 మంది ఓటర్లలో ఒక ఓటరును ఎంపిక చేసి 100 మంది ఓటర్లకు సమన్వయకర్తగా నియమించాలని, హుజూర్‌నగర్‌లో కనీసం 50,000 ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ 70 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని,తెలంగాణ ప్రజానీకం టిఆర్ఎస్ ప్రభుత్వం, టిఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి, భూకబ్జాలు, అక్రమాలతో విసిగిపోయారని, రాబోయే 90 రోజులు అందరూ కష్టపడి పనిచేయాలని అభ్యర్థించారు.

## స్వదేశీ పరిజ్ఞానంతో.. ఆదిత్య ఎల్-1 మిషన్

- సెప్టెంబర్ 2న నింగిలోకి




**టీమీడియా,ఆగస్టు25,శ్రీహరికోట** : చంద్రయాన్-3 ప్రయోగ విజయవంతమైన తర్వాత భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉత్సాహంతో మరికొన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపట్టనున్నది. సెప్టెంబర్ 2న ఈ ప్రయోగం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఈ మిషన్ ద్వారా సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపనున్నది. సూర్యుడి పుట్టుక, అక్కడి పరిస్థితులను గుట్టు విప్పేందుకు ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపడుతుండగా.. ఈ శాటిలైట్‌ను భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్-1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఉపగ్రహం ద్వారా అతి దగ్గరి నుంచి సౌర వ్యవస్థపై నిఘా పెట్టి.. సౌర తుఫానులు, సూర్యుడి పుట్టుక, అక్కడి వాతావరణం, పరిస్థితులపై అధ్యయనం చేయనున్నది.ఇందు కోసం ఏడు పేలోడ్స్‌ను తీసుకెళ్లనున్నది. ఫోటోస్పియర్, క్రోమోస్పియర్, సూర్యుడి బయటి పొర (కరోనా)పై అధ్యయనంలో చేయడంలో ఉపయోగపడనున్నాయి. ఆదిత్య ఎల్-1 పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో చేపడుతున్నది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ , పుణె ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఈ మిషన్ కోసం పేలోడ్స్‌ను అభివృద్ధి చేశాయి. ప్రయోగం కోసం రెండువారాల కిందటే పేలోడ్స్ ఏపీ శ్రీహరికోటలోని ఇస్రో స్పేస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. వచ్చే నెల 2న ప్రయోగం జరిగే అవకాశం ఉందని ఇస్రో వర్గాలు తెలిపాయి.

## వ్యవస్థీకృత దోపిడీలు తెలంగాణలో తగ్గుముఖం

- డీజీపీ అంజనీకుమార్



**టీమీడియా,ఆగస్టు25, హైదరాబాద్** : తెలంగాణలో వ్యవస్థీకృత దోపిడీలు, సాంప్రదాయ నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని డీజీపీ అంజనీకుమార్ తెలిపారు. ప్రత్యేకించి హైదరాబాద్ శివార్లలో నేరాలు గణనీయంగా తగ్గాయని, అదే సమయంలో సైబర్ నేరాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలోని జోనల్ ఐజీపీ, రేంజ్ డీఐఎస్‌జీ, అన్ని యూనిట్ అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెలవారీ ఆన్‌లైన్ గ్రేవ్ క్రైమ్ రివ్యూ, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్స్, హెచ్‌ఆర్‌ఎమ్‌లు, పాత కేసుల స్థితి, నేరారోపణ రేటు, నేర విశ్లేషణ, ఇతర కీలక అంశాలను సమావేశంలో చర్చించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ , పెండెన్సీ కేసుల పరిష్కారంపై డీజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యధిక కేసులను పరిష్కరించడంలో రామగుండం యూనిట్ అత్యుత్తమంగా పనిచేసినందుకు అభినందనలు తెలిపారు. మహిళలపై నేరాలు 46.34 శాతం తగ్గాయని ఆయన అన్నారు. పెండింగ్‌ను క్లియర్ చేయడంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు రివార్డులు అందజేస్తామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న నేరాల స్వభావం ప్రతి దశాబ్దానికి ఒక్కసారి మారుతుందని అన్నారు. ఇంటర్నెట్ వినియోగం పెరుగడం వల్లనే ప్రతిచోటా సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సమర్థవంతంగా పనిచేసే బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏడీజీపీ, సీఐడీ చీఫ్ మహేశ్ భగవత్ , పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూడు పిల్లలకు జన్మనిచ్చిన పెద్దపులి రికా.. సఫారీ పార్కులో తల్లీ పిల్లల సందడి..




**టీమీడియా,ఆగస్టు25, సిలిగురి:** పశ్చిమబెంగాల్ రాష్ట్రం జల్పాయ్‌గురి జిల్లాలోని సిలిగురి పట్టణ సమీపంలోగల బెంగాల్ సఫారీ పార్కులో రికా అనే పెద్దపులి మూడు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ నెల 19న ఆ మూడు పులి కూనలు జన్మించాయని బెంగాల్ సఫారీ పార్క్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం తల్లీ, పిల్లలు సఫారీ పార్కులో సందడి చేస్తున్నాయి. రికా, దాని పిల్లలు సందడి చేస్తున్న దృశ్యాలు ఎన్‌క్లోజర్‌లోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బెంగాల్ సఫారీ పార్కు అధికారులు ఆ వీడియోను విడుదల చేశారు. కింది వీడియోలో పెద్దపులి రికాను, దాని మూడు పిల్లలను మీరు కూడా వీక్షించవచ్చు.

# అమిత్‌షా షెడ్యూల్‌లో మార్పులు

- నేరుగ ఖమ్మం సభకు



**టీమీడియా,ఆగస్టు25, ఖమ్మం:** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ అగ్రనాయకత్వం ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా అమిత్ షా టూర్ ఖరారైంది. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ సభతోనే ఎన్నికల యుద్ధంలోకి దిగాలని బీజేపీ భావిస్తోంది. ఆగస్టు 27వ తేదీన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 2.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి అమిత్? షా చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్?లో 3 గంటల 25 నిమిషాలకు ఖమ్మం చేరుకుంటారు. ఆ తర్వాత 'రైతు గోస-బీజేపీ భరోసా'లో పాల్గొని ప్రసంగిస్తారు. సభ ముగిసిన తర్వాత తిరిగి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.హెూం మంత్రి అమిత్ షా తెలంగాణ టూర్?లో స్వల్ప మార్పులు జరిగాయి. తొలుత కొత్తగూడెం చేరుకుని, ఆ తర్వాత ఖమ్మం వేదికగా తలపెట్టిన బహిరంగ సభలలో ప్రసంగించాల్సి ఉండేది. కానీ, సమయాభావం కారణంగా ఆయన పర్యటనలో మార్పులు చేపట్టారు. కొత్తగూడెం రాకుండా నేరుగా ఖమ్మం సభకే అమిత్?షా హాజరుకానున్నట్టు అధికారికి ప్రకటన వెలువడింది.తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ అగ్రనాయకత్వం ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా అమిత్ షా టూర్ ఖరారైంది. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ సభతోనే ఎన్నికల యుద్ధంలోకి దిగాలని బీజేపీ భావిస్తోంది. ఆగస్టు 27వ తేదీన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 2.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి అమిత్? షా చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్?లో 3 గంటల 25 నిమిషాలకు ఖమ్మం చేరుకుంటారు. ఆ తర్వాత 'రైతు గోస-బీజేపీ భరోసా'లో పాల్గొని ప్రసంగిస్తారు. సభ ముగిసిన తర్వాత తిరిగి గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.నిజానికి గతంలోనే ఖమ్మంలోనే సభను నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. కానీ వర్షాల కారణంగా అమిత్ షా టూర్ రద్దైంది. ఇక మరికొద్దిరోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. అధికార బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా . కాంగ్రెస్ దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాపై కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖారులోగా తొలి జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. అమిత్ షా సభ ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరించాలని బీజేపీ తెలంగాణ నేతలు భావిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే టార్గెట్ గా అమిత్ షా ప్రసంగం ఉండే అవకాశం ఉంది.ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో టికెట్లు దక్కని నేతలు బీజేపీ వైపు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ చాలా మంది నేతలు పార్టీలు మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ మారే నేతలను తమవైపు తీసుకువచ్చేందుకు కమలనాథులు కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.

## దుమారం రేపుతున్న పల్లా వ్యాఖ్యలు

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫైర్!

- వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్



**టీమీడియా,ఆగస్టు25,హైదరాబాద్:**
బీఆర్ యస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకుంటున్నారు సార్ అంటే . సీఎం కేసీఆర్ అవతలివైపు ఉంటె వాళ్ళు కుక్కల్లా మొరుగుతున్నారను , ఇటువైపు తెస్తే పిల్లుల్లా పడి ఉంటారని అన్నట్లు చెప్పినమాటలు దుమారం రేపుతున్నాయి సీఎం కేసీఆర్ అలా అన్నారో లేదోగానీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాటలు వైరాలు అవుతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే ఎన్నికల వేళ ఎలాంటి మాటలు పార్టీకి చేటు తెచ్చేవిగా మారె ప్రమాదం లేకపోలేదు పల్లా జనగాం టికెట్ ఆశిస్తున్నందున ప్రస్తుతం అదే అధికార పార్టీ శాసనసభ సభ్యుడు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి కూడా పల్లా వ్యాఖ్యలను తప్పు పట్టారు .టీడీపీ, కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, నేతలపై ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తీవ్రంగా స్పందించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి, బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగేలా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారని ధ్వజమెత్తారు. తెలంగాణ స్థిరత్వం కోసం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని వక్రీకరించారన్నారు. పల్లా తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పల్లా మాట్లాడిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నిన్నటి వరకు ఆ పార్టీలో ఉన్నావారు, ఇప్పుడు మనకు ఎందుకు సర్, ఇప్పటికే మనకు 88 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు, వారిని తీసుకోవడం ఎందుకని తాను కేసీఆర్ ను ప్రశ్నించానని, అందుకు కేసీఆర్ మాట్లాడుతూ.. వాళ్లు అవతలివైపు ఉండి కుక్కల్లాగా మాట్లాడుతున్నారని, ఆ కుక్కనే ఇటు వేస్తే పిల్లిలా అయిపోద్ది అని తనతో చెప్పారన్నారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో కలకలం రేపుతున్నాయి.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

- ప్రజాగర్జన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్

- ప్రకటించిన రేవంత్ రెడ్డి






**టీమీడియా,ఆగస్టు25,చేవెళ్ల** : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని, రెండు పార్టీల మధ్య రహస్య స్నేహం ఉందని ఆరోపించారు ఖర్గే. వాళ్లిద్దరూ రహస్య మిత్రులేనని ఫైర్ అయ్యారు. చెవెళ్లలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఖర్గే హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని ధ్వజమెత్తారు. మోదీని గద్దె దించాలని సెక్యులర్ పార్టీలన్నీ ఏకమయ్యాయని, కేసీఆర్ మాత్రం ఒక్క సమావేశానికి కూడా రాలేదన్నారు ఖర్గే. సెక్యూలర్ పార్టీ అని చెప్పుకునే..బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని, రెండు పార్టీల మధ్య రహస్య స్నేహం ఉందని ఆరోపించారు ఖర్గే. వాళ్లిద్దరూ రహస్య మిత్రులేనని ఫైర్ అయ్యారు. చెవెళ్లలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఖర్గే హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని ధ్వజమెత్తారు. మోదీని గద్దె దించాలని సెక్యులర్ పార్టీలన్నీ ఏకమయ్యాయని, కేసీఆర్ మాత్రం ఒక్క సమావేశానికి కూడా రాలేదన్నారు ఖర్గే. సెక్యూలర్ పార్టీ అని చెప్పుకునే కేసీఆర్, మోదీని గద్దె దించేందుకు ఏర్పాటు చేసిన ఇండియా కూటమి సమావేశానికి ఎందుకు రావడంలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. బీజేపీ సపోర్ట్‌గా ఉన్న కేసీఆర్‌ను తెలంగాణలో గద్దె దించాలని పిలవునిచ్చారు ఖర్గే. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ కాంగ్రెస్ నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో దళితులు, గిరిజనులు మోసపోయారన్నారు. వీరిని ఆదుకునేందుకే నేడు ఖర్గే ఇక్కడకు వచ్చారన్నారు. తాము ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు మూడు కార్పోరేషన్ల చొప్పున ఏర్పాటు చేస్తామన్నారు. చేవెళ్ల గడ్డమీద నుండి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు పెంచేలా నిర్ణయం తీసుకుంటామన్నారు.అంబేడ్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని, కాంట్రాక్ట్ పనుల్లో రిజర్వేషన్ ఇస్తామని, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామని రేవంత్ ఈ సందర్భంగా ప్రకటించారు. రాష్ట్రంలో ఐదు ఐటీడీఏలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15వేలు, డిగ్రీ పూర్తిచేస్తే 25 వేలు, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు రూ.1 లక్ష ఇస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని, గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. పోడు భూముల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు.సోనియా గాంధీ సూచనల మేరకు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దళిత, గిరిజనులను ఆదుకోవడానికే ఈ ఎస్సీ డిక్లరేషన్ అన్నారు. కాగా, అంతకుముందు, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**టీ మీడియా, ఆగస్ట్ 26, జన్నారం:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం రోజున మండలంలోని పోనకల్ గ్రామంలో గల గడ్డం రాజు అను వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు అన్న విషయం తెలుసుకొని జన్నారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 11 వేల రూపాయల నగదు అందజేసి ఆసుపత్రిలో చూపించుకోవలసింది తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, రాజశేఖర్, రాజేందర్, సురేష్, లయన్స్ క్లబ్ సభ్యులు భూమేష్, విజయకుమార్, సుధీర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కువైట్‌లో రోడ్డు ప్రమాదం

-తెలుగు కుటుంబం దుర్మరణం



**టీమీడియా,ఆగస్టు25,కువైట్** : లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందినట్లు సమాచారం. మృతుడు గౌస్‌బాషా (35) అతని భార్య (30), ఇద్దరు కుమారులు ఈ ప్రమాదంలో మృతి చెందారు.. గౌస్‌బాషా రాజంపేట పట్టణంలోని ఎగువగడ్డలో ఉన్న అవ్వాతాతల వద్ద ఉంటూ స్థానిక ఓ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం తన స్వగ్రామమైన మదనపల్లెకి వెళ్లారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లి వివాహం చేసుకుని స్థిరపడ్డారు.బెంగళూరు నుంచి కువైట్‌కి వెళ్లిన గౌస్‌బాషా, ఆయన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి కారులో వెళ్తూ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో మృతి చెందినట్లు సమాచారం.రోడ్డు ప్రమాదం జరిగింది వాస్తవమేనని, మృతి చెందినట్లు చెబుతున్న వ్యక్తికి ఫోన్ చేస్తే అందుబాటులోకి రావడం లేదని.. దీని బట్టి చూస్తే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని.. వారి మృతదేహాలను చూసే వరకు నిర్ధారించలేమని గౌస్‌బాషా సమీప బంధువులు తెలిపారు.

## భారత జాగృతి జిల్లా కమిటీల నియామకాలు..!




**టీమీడియా,ఆగస్టు25, హైదరాబాద్** : రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భారత జాగృతి సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. సంస్థాగత నిర్వహణ కోసం జిల్లాల వారీగా కమిటీ నాయకులను ప్రకటించారు. ఈ నియామకాలు తక్షణం అమల్లోకి వస్తాయని తెలిపారు. భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా అనంతుల ప్రశాంత్‌ను నియమించారు. జోగులాంబ-గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఎల్వీఎన్ రెడ్డి, సిద్ధిపేట అధ్యక్షులుగా పీ శ్రీధర్ రావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా అప్పాల నరేందర్ యాదవ్, యాదాద్రి - భువనగిరి అధ్యక్షులుగా చందుపట్ల సుజీత్ రావు, మెదక్ జిల్లా అధ్యక్షులుగా వీరప్పగారి రమేశ్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా మూల రాము గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్ జిల్లా కో కన్వీనర్‌గా బీ వేణుగోపాల్ రావు, భారత జాగృతి యువజన విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ గా బొల్లంపల్లి సందీప్ నియమితులయ్యారని భారత జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

## అనుమతులు లేకుండా మరమ్మత్తులే ప్రమాదానికి కారణం

- సిగ్నల్ ఇన్‌ఛార్జ్ కు బెయిల్ ఇవ్వద్దు

- ఒడిషా రైలు ప్రమాదంపై సిబిఐ



**టీమీడియా,ఆగస్టు25,భువనేశ్వర్** : జూన్‌లో సంభవించిన ఒడిషాలో మూడు రైళ్ల ప్రమాదానికి 'అనుమతులు లేకుండా చేసిన మరమ్మత్తులే' కారణమని సిబిఐ వెల్లడించింది. ఈ మేరకు భువనేశ్వర్‌లోని ప్రత్యేక న్యాయస్థానానికి సిబిఐ వివరించింది. సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగల్ ఇన్‌ఛార్జి) అరుణ్ కుమార్ మహంత.. ఉన్నతాధికారుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా క్షేత్ర స్థాయిలో మరమ్మతులు చేయించారని తెలిపింది. ఈ రైలు ప్రమాదానికి సంబంధించిన కేసులో సిబిఐ అరెస్టు చేసిన ముగ్గురిలో ఒకరైన అరుణ్ కుమార్ మహంత తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ దాఖలు చేసిని పిటీషన్ విచారణ భువనేశ్వర్‌లోని సిబిఐ కోర్టులో శుక్రవారం జరిగింది. మహంత బెయిల్ పిటీషన్‌ను సిబిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బహానగా బజార్ స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగిన 94వ క్రాసింగ్ లెవెల్ గేట్ వద్ద మరమ్మత్తు పనులు మహంత సమక్షంలోనే జరిగాయని కోర్టుకు సిబిఐ వివరించింది. ఈ మరమ్మత్తు పనులు కోసం సీనియర్ డివిజినల్ ఇంజినీర్ (సిగల్ అండ్ టెలికం) నుంచి అనుమతులు గానీ, సర్క్యూట్ చిత్రంగానీ తీసుకోలేదని సిబిఐ ఆరోపించింది. గేట్ నెంబరు 79 వద్ద మరమ్మతులకు ఉపయోగించిన సర్క్యూట్ చిత్రం ఆధారంగానే ఇక్కడ మరమ్మతులు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించింది. పనులు జరుగుతున్నప్పుడు మహంత అక్కడే ఉన్నారని, ఆయన ఆధ్వర్యంలోనే మరమ్మత్తులు చేపట్టారని, అందువల్ల ఆయనకు బెయిల్ మంజూరు చేయొద్దని కోర్టుకు సిబిఐ విజ్ఞప్తి చేసింది. అయితే మహంత తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న లెవెల్ క్రాసింగ్ గేట్ గత కొంత కాలంగా సరిగా పని చేయడం లేదని, ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని కోర్టుకు తెలిపారు. పర్యవేక్షణ పనిని ఇతర వ్యక్తులకు అప్పగించారని, అందువల్ల ప్రమాదానికి మహంత బాధ్యుడు కాదని వాదన వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం మహంతకు బెయిల్ నిరాకరించింది. సిగల్, ఇంటర్‌లాకింగ్ ఇన్‌స్టాలేషన్లను పరీక్షించడం, సరిదిద్దడం, మార్పులు చేయడం పిటిషనర్ (మహంత) విధుల్లో భాగమని పేర్కొంది. ఉన్నతాధికారులు ఆమోదించిన సూచనలకు అనుగుణంగా అతడు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉండేదని అభిప్రాయపడింది. అందులో విఫలమైనందువల్లే.. 296 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం..ఈ ప్రమాదానికి మహంతానే ప్రధాన కారకుడని కోర్టు భావిస్తోందని పేర్కొంది.ఈ కేసును కేంద్ర ప్రభుత్వం సిఫారసు మేరకు సిబిఐ విచారిస్తుంది, ముగ్గురిన్ని అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో సెక్షన్ ఇంజినీర్ (సిగల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ మొహమ్మద్ ఆమిర్ ఖాన్, టెక్నిషియన్ పప్పు కుమార్‌లు ఉన్నారు.